

**100 వ**

**నవలకు చేరువవుతున్న**

**మాస్టర్ రైటర్**

# సూర్యదేవర రామ్‌మోహనరావు

Your Favourite Novelist

**87th Novel**



# ప్రేమ... ఆకర్షణ... మోహం

# సూర్యదేవర రామ్ మోహనరావు

# ప్రేమ... ఆకర్షణ... మోహం

మధుప్రియ పబ్లికేషన్స్
మాచవరం • విజయవాడ - 520 004

PREMA... AKARSHNA... MOHAM
(By 'MAYURI' Monthly)

By
SURYADEVARA RAM MOHANA RAO

Published by :
MADHU PRIYA PUBLICATIONS
Machavaram, Vijayawada - 520 004

First Edition :
2009

Price :
Rs.70-00

Cover Design :
**Durga Rao**

Printers :
RAMANA OFFSET PRINTERS
Vijayawada - 3

# ప్రేమ... ఆకర్షణ... మోహం

తెల్లటి పున్నాగ పువ్వుల మీద లేత ఎరుపు రంగు చిలికినట్లుగా ఉంది ఆకాశం- ఉదయం ఆరూ నలభై అయిదు నిమిషాలైంది.

జిమ్ సెంటర్ మెయిన్ హాల్లోంచి బయటికొచ్చాడు ముఖేష్.

పాతికేళ్ల ముఖేష్ అందంగా ఉంటాడు. తెల్లటి ఛాయ- బలమైన దృఢమైన శరీరం, విసురుగా, వత్తుగా నుదురుమీద పడే జుత్తు- అయిదడుగుల ఎనిమిది అంగుళాల ఎత్తు- అందమైన, విశాలమైన కళ్లు- పొడవైన ముక్కు- భుజమ్మీద ఉన్న లైట్ బ్రౌన్ కలర్ టర్కీ టవల్తో ముఖం కాళ్ళు, చేతులు ఛాతీమీద పట్టిన చెమటను తుడుచుకుని, డ్రెస్సింగ్ రూమ్‌లో కెళ్ళి, పదినిమిషాల్లో బయటికొచ్చాడు.

గస్సీ కుర్తా, పైజామాలో గంధపు చెక్కతో చేసిన అందమైన బొమ్మలా ఉన్నాడు ముఖేష్.

పార్కింగ్ ప్లేస్‌లో ఉన్న మారుతీవేపు నడిచాడు.

మరోక్షణంలో మారుతీకారు అక్కడ నుండి మాయమైపోయింది.

ఇరవై నిమిషాలు గడిచాయి-

లాల్‌బహదూర్ స్టేడియం పార్కింగ్ ప్లేస్‌లో కారాగింది. ఠీవిగా కారుదిగి, లోనికి నడిచాడు.

అతని కళ్లు దేనికోసమో వెతుకుతున్నాయి.

"బుష్ ఎండ్యూరెన్స్ టెస్ట్" ఆ బ్యానర్ కనబడగానే విశాలమైన హాలు వేపు నడిచాడు. ఆ టెస్ట్‌కు సంబంధించిన న్యూస్ ఐటమ్‌ని, మార్నింగ్ పేపర్లో చదివాడు.

బారన్ ఇంటర్నేషనల్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ యువతీ యువకుల కోసం సంయుక్తంగా ఏర్పాటు చేసిన విచిత్రమైన పోటీ అది.

మహానగరం నడిబొడ్డున వందలాదిమంది యువతీ యువకులు మంచినీళ్లు తప్ప మరేమీ ముట్టుకోకుండా, ప్రకృతి సహజమైన కాలకృత్యాలను సైతం తీర్చుకోకుండా, అత్యంత నిగ్రహంగా, శారీరక, మానసిక శక్తుల్ని కూడదీసుకుని ఓపిగ్గా ఒక తాడు పట్టుకొని నిల్చునే పోటీ. మొదటిరోజు ఆ పోటీలో 1150 మంది పాల్గొన్నారు. రెండోరోజు రాత్రికి కేవలం నలభైమంది మాత్రమే మిగిలారు. సిటీలోని హైక్లాస్ సొసైటీకి చెందిన అబ్బాయిలు, అమ్మాయిలు అందులో ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం విచిత్రం.

అందులో మిస్ ఉస్మానియా- మిస్ హైదరాబాద్- ఉండడం విశేషం. హాల్లోకి అడుగుపెట్టిన ముఖేష్ చూపులు దూరంగా లైట్ల వెలుగులో నుంచున్న అమ్మాయిల్నే చూస్తున్నాయి.

ఒకవేపు మంద్రస్థాయిలో విన్పిస్తున్న పాప్ మ్యూజిక్- రెండోవైపు పోటీదారులు లయబద్ధంగా ఊగుతూ- కాళ్ళాడిస్తూ- ఓపికను, నిగ్రహశక్తిని నిలుపుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

వెరీ... ఇంట్రెస్టింగ్ కాంపిటీషన్...

వాళ్లకెదురుగా వందల సంఖ్యలో ప్రేక్షకులు... మధ్య, మధ్యలో నిర్వాహకుల కామెంట్స్.

ఎట్మాస్పియర్ అంతా లవ్లీగా ఉంది.

లోనికొచ్చిన ముఖేష్ని, పోటీలో ఉన్న పదిమంది అమ్మాయిలూ కన్నార్పకుండా చూస్తున్నారు.

ముఖేష్ని వాళ్లు ఛీఫ్ గెస్ట్లా చూస్తున్నారు.

కాని ముఖేష్ వాళ్లని, ఓరకంట పరీక్షగా చూడడం, వాళ్లు గమనించ లేదు.

"హలో, హేండ్సమ్... కమాన్. జాయిన్ విత్ అజ్...." ఒక స్వీటీ చిరునవ్వుతో ఆహ్వానించింది.

"థాంక్యూ.... ఐ హేవ్ నో పేషెన్స్...." నవ్వుతూ జవాబిచ్చి ముందుకు సాగిపోయాడు.

ఒక్క అమ్మాయి కూడా అతన్ని ఎట్రాక్ట్ చేయలేకపోయింది.

ముఖేష్ కళ్లలో ఏదో నిరాశ. నిరాశకు అర్థం అతనికి మాత్రమే తెలుసు... గబగబా ఆ హాల్లోంచి, బయటికొచ్చేసాడు. మరో పదినిమిషాల తర్వాత, లాల్‌బహదూర్ స్టేడియం లోంచి బయటికొచ్చిన క్రీమ్ కలర్ మారుతీకారు బంజారా హిల్స్ వేపు దూసుకుపోయింది.

మరో ఇరవై అయిదు నిమిషాల తర్వాత-

బంజారా హిల్స్ రోడ్ నెం.18లో, ఓ అందమైన బంగ్లా ముందు కారాగింది.

లోనికెళ్తూనే, వినయంగా ఎదురొచ్చిన పర్సనల్ సెక్రటరీ పద్మనాభంని ఒకే ఒక ప్రశ్న వేసాడు ముఖేష్.

"డాడీ నుంచి ఫోనొచ్చిందా?"

"నో... సర్... రాలేదు?

చేతివైపు చూసుకున్నాడు.

8.15 నిమిషాలు.

కరెక్టుగా ఎనిమిది గంటలకు ఫోన్ చేస్తానన్నారు డాడీ. ఎందుకు ఫోన్ చెయ్యలేదు– మర్చిపోయారా?... నో... నో... నెవ్వర్...ఎంత బిజీగా ఉన్నా, డాడీ తన విషయంలో ఏదీ మరిచిపోరు!

సర్వెంట్ మెయిడ్ ఇచ్చిన యాపిల్ జ్యూస్‌ను తాగుతూ హిందూ పేపర్ని తిరగేస్తున్నాడు ముఖేష్.

సరిగ్గా అదే టైమ్‌లో ఫోన్ మోగింది.

"హలో డాడీ హౌ ఆర్యూ...."

ముఖేష్ తండ్రి, ముఖేష్‌ని పిల్చుకునే ముద్దు పేరు 'డాడీ' ముఖేష్ తండ్రి అరవిందరావు ఇరవైఏళ్ల క్రితం చిన్న కాస్మొటిక్స్ షాపుని స్టార్ట్ చేసాడు. అంచెలంచెలుగా ఎదిగాడు... బ్యూటిక కాస్మోటిక్స్ ఇంటర్నేషనల్. ప్రస్తుత లేటెస్ట్ ప్రొడక్ట్సని, ప్రొడ్యూస్ చేసి, మార్కెటింగ్ చేసే సంస్థ ప్రతిష్టాత్మక సంస్థ. ప్రస్తుతం అరవిందరావు కలకత్తాలోని ఆఫీసు నుంచి ఫోన్ చేసాడు ముఖేష్‌కి.

"ఫైన్... థాంక్యూ డాడ్...."

వెంటనే డాడీ ఏ విషయం గురించి అడుగుతాడో ముఖేష్‌కి తెల్సు. అందుకే జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాడతను.

"ఫైవ్‌డేస్ ఓవర్... ఇంకో అయిదు రోజులున్నాయి. ఏమైంది నీ పందెం? అమ్మాయి దొరికిందా?" అరవిందరావు సీరియస్‌గా అడిగాడు.

"డాడ్... నువ్వే ఓడిపోతావ్... ఇంకా అయిదు రోజులు టైముందిగా?" నెమ్మదిగా అన్నాడు ముఖేష్.

"నో మైడియర్ బోయ్... ఈ అరవిందరావుకి ఓటమి లేదు. మన ఒప్పందం ప్రకారం ఈ అయిదు రోజుల్లో మనిద్దరికి నచ్చే అమ్మాయిని, నువ్వు సంపాదిస్తేనే, కాదు... నాకు చూపిస్తేనే... పదకొండోరోజు నేను నీ మాట వినేది. లేకపోతే నువ్వు నా మాట వినాలి. నేనెవర్ని పెళ్లి చేసుకోమంటే వాళ్లని తలొంచుకొని పెళ్లి చేసుకోవాలి. అండర్‌స్టాండ్" పందెం విషయంలో డాడీ చాలా పర్టిక్యూలర్‌గా ఉన్నాడనే విషయం అర్థమైపోయింది ముఖేష్‌కి.

"నో... డాడీ... నేను ఓడిపోను. ఐ విల్ విన్. నేను గెలుస్తాను.. నువ్వే ఓడిపోతావ్..." ధీమాగా అన్నాడు ముఖేష్.

"ఓ.కే. కేరియాన్... కావలిస్తే ఈ అయిదురోజులు ఆఫీసుకి వెళ్ళకుండా వెతుక్కో మళ్లీ రేపుదయం సరిగ్గా ఎనిమిది గంటలకు ఫోన్ చేస్తాను" చెప్పాడు అరవిందరావు.

"ఇవ్వాళ నీ ఫోన్ ఎయిట్ ఫిఫ్టీన్‌కి వచ్చింది..." అన్నాడు ముఖేష్ సన్నగా నవ్వుతూ.

"నో.... డాడీ.... ఈ అరవిందరావు ఎప్పుడు టైమ్ సెన్స్‌ని మిస్ కాడు. సరిగ్గా ఎయిటో క్లాక్‌కి జిమ్ సెంటర్‌కి ఫోన్ చేసాను- కావలిస్తే ఎంక్వయిరీ చేసుకో" ఫోన్ పెట్టేసాడు అరవిందరావు.

ముఖేష్ ఒక్కక్షణం తన తండ్రి టైమ్‌సెన్స్ గురించి ఆలోచించి, బాత్‌రూమ్ వేపు నడిచాడు.

* * * * *

పద్మనాభానికి యాభై ఏళ్లుంటాయి- చాదస్తం- అమాయకత్వం- సిన్సియారిటీల కలయిక- బూతద్దాల కళ్లజోడు- మిస్సమ్మ సిన్మాలో ఎన్టీఆర్ టైపు దుస్తులు.

గబగబా వచ్చి ముఖేష్ ఎదురుగా నుంచున్నాడు.

మూడ్రోజుల నుంచీ, చినబాబు అనే ముఖేష్ ఎందుకు ఆఫీసుకి వెళ్లడం లేదో, ఏదో పోగొట్టుకున్నవాడిలా, ఇంట్లో గంటలతరబడి ఆలోచించడం, ఏమిటో- లేకపోతే కారేసుకుని రోడ్డుమీద తిరగడం ఏమిటో ఏమీ అర్థంగాక చాలా ఆశ్చర్యంగా ఉంది పద్మనాభానికి.

ఎప్పుడు సీరియస్‌గా కంప్యూటర్ బుక్స్ చేతిలో పట్టుకునే ముఖేష్ చేతిలో కాస్మోపాలిటన్, ఫెమీనా, తదితర బుక్స్ ఎందుకుంటున్నాయో, ఏమీ అర్థం కావడంలేదతనికి. చేతిలోని 'షి' అమెరికన్ మాగజైన్‌ని పక్కన పడేసి, తలెత్తి పద్మనాభం వేపు చూసాడు ముఖేష్.

"నాకో అందమైన అమ్మాయి కావాలి... చూబెట్టగలవా...?" ముఖేష్ ఏం మాట్లాడుతున్నాడో మొదట అర్థం కాలేదు పద్మనాభానికి. తన బాస్

తనతో అమ్మాయిల విషయం మాట్లాడడం ఏమిటి? విషయం అర్థంకాగానే బిత్తరపోయాడు పద్మనాభం. ఏం జవాబు చెప్పాలో తెలీక శివాలయంలో విభూతి పండులా నిలబడిపోయాడు.

"నిన్నే....నాభం...." గద్దించాడు ముఖేష్.

"అమ్మాయిల్ని సప్లయ్ చేసేవాళ్లు... ఎక్కడుంటారో నాకు తెలీదయ్యా" వినయంగా అన్నాడతను- ఏడుపు ముఖంపెట్టి.

ఈసారి బిత్తరపోవటం ముఖేష్ వంతయింది.

"అమ్మాయిల్ని సప్లయా... అదేంటది?"

"కొంతమంది అదే వృత్తిలో ఉన్నవాళ్లు ఉంటారయ్యా- వాళ్లని కాల్‌గర్ల్స్ అంటారు. సిన్మాఫీల్డులో అయితే ఎగస్ట్రాల్నీ... సప్లయ్ చేస్తారట- ఈ విషయాలు నాకు బొత్తిగా కొత్త. తమరు ఎంక్వయిరీ చేయమంటే..." నసిగాడతను.

అతని అమాయకత్వానికి, భళ్లున నవ్వొచ్చింది ముఖేష్‌కి.

"ఎక్కడ ఎంక్వైరీ చేస్తావ్?" సీరియస్‌గా అడిగాడు ముఖేష్.

"రైల్వేస్టేషన్ ఎంక్వయిరీస్‌లో అడిగితే?" ఆ జవాబుకి, మరి నవ్వాపుకోలేకపోయాడు ముఖేష్.

పెద్దగా నవ్వేసాడు.

"నేనడిగేది కాల్‌గర్ల్స్, కాస్ట్‌లీ గర్ల్స్ గురించి కాదు. అందమైన అమ్మాయిలు ఎక్కడెక్కడుంటారో చెప్పగలవా" మళ్లీ, వెర్రి ముఖం వేసేసాడు పద్మనాభం- తను చెప్పలేకపోతే తనకేం తెలీదనుకుంటాడని కాసేపు ఆలోచించి-

"కాలేజీలు, యూనివర్శిటీలో, బ్యాంక్స్, ఎయిర్‌పోర్ట్, రైల్వేస్టేషన్" వరసగా దండకం చదవడం ప్రారంభించాడు పద్మనాభం.

"ఎయిర్‌పోర్ట్... గుడ్ ఐడియా..." మరో పదినిమిషాల తర్వాత పద్మనాభాన్ని తీసుకుని, ఎయిర్‌పోర్ట్‌కి బయలుదేరాడు ముఖేష్. విజిటర్స్ రంగు, రంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన బొమ్మల్లా తిరుగుతున్న ఎయిర్‌హోస్టెస్‌లు.. స్టాఫ్...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1166**

* * *

**Read other novels of Suryadevara Rammohana Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Suryadevara+Rammohana+Rao&id=409**